'వివాహ ఆహ్వాన పత్రిక' అందజేత



మాజీ మేయర్ మేకల కావ్యకు వివాహ ఆహ్వాన పత్రికను అందజేస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

జవహర్‌నగర్, అక్టోబర్ 15: మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి కూతురు వివాహాన్ని పురస్కరించుకొని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి జవహర్ నగర్‌లోని పలువురి నాయకులకు వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ మేయర్ మంగళవారం మాజీ మేయర్ మేకల కావ్య, ఉద్యమకారులు, కాంగ్రెస్ నాయకులకు పత్రికలను అందజేసి వివాహానికి రావాలని కోరారు.

పేదల ఆరోగ్యానికి సీఎంఆర్ఎఫ్ భరోసా

మల్కాజిగిరి, అక్టోబర్ 15: పేదల ఆరోగ్యానికి బీఆర్ఎస్ భరోసా నిస్తుందని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ఈస్ట్ ఆనంద్‌బాగ్‌కు చెందిన ఎం శ్రీనివాస్ గౌడ్ కుటుంబానికి రూ.60వేల సీఎం రిలీఫ్ ఫండ్ పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యాక్రమంలో విజయ్‌కుమార్ యాదవ్, నవీన్‌యాదవ్, సుకేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

డివిజన్‌ను అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతాం

సీసీ రోడ్డు పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ బన్నాల

ఉప్పల్, అక్టోబర్ 15: డివిజన్‌ను అభివృద్ధి, సంక్షేమంలో అగ్రగామిగా నిలుపుతామని జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్, చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. చిలుకానగర్ డివిజన్ లోని శ్రీనగర్‌కాలనీలో రూ.23 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను మంగళవారం కార్పొరేటర్ పరిశీలించారు. కార్యక్రమంలో ఈఈ హరిలాల్, ఏఈ రాజ్‌కుమార్, వర్క్‌ఇన్‌స్పెక్టర్ కేదార్, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ప్రవీణ్ ముదిరాజ్, కొండల్‌రెడ్డి, జగన్, కాలనీ అధ్యక్షులు కొండయ్య, మల్లేష్, సాయి, ఐలయ్య, సుదర్శన్‌రెడ్డి, సాజిద్‌బాయ్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన

అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ట్రాఫిక్ సీఐ

ఉప్పల్, అక్టోబర్ 15 : రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహనతోపాటు ఆచరణ తప్పనిసరిగా ఉండాలని ఉప్పల్ ట్రాఫిక్ సీఐ లక్ష్మిమాధవి అన్నారు. నాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఆటో డ్రైవర్లకు మంగళవారం ట్రాఫిక్ సీఐ లక్ష్మిమాధవి, నాచారం సీఐ రుద్విర్‌కుమార్‌లు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రమాదాలు జరుగకుండా ఉండాలంటే డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఆటోయూనియన్ అధ్యక్షుడు వేముల మారయ్య, పలువురు ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.

పార్టీలో కష్టపడ్డ వారికి మొదటి ప్రాధాన్యం

మాట్లాడుతున్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు, నియోజకవర్గ ఇన్‌చార్జి వజ్రేశ్‌యాదవ్.

శామీర్‌పేట,అక్టోబర్15: పార్టీలో కష్టపడ్డ వారికి మొదటి ప్రాధాన్యత ఉంటుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వజ్రేశ్‌యాదవ్, డీసీసీ అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి అన్నారు. ఉమ్మడి శామీర్‌పేట మండలం ఇందిరమ్మ ఇండ్ల కమిటీపై అవగాహన సదస్సును తూంకుంట మున్సిపాలిటీలో మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మేయర్ శాంతి, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, ప్రహాకర్‌గౌడ్, జైపాల్‌రెడ్డి, వైఎస్.గౌడ్, శ్రీకాంత్‌యాదవ్, నర్సింలు, ఏ బ్లాక్ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శంకర్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ బాలేశ్, మాజీ సర్పంచ్ కిశోర్‌యాదవ్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు ముజీబుద్దిన్, అశోక్, మోహన్‌రెడ్డి, మహేందర్‌యాదవ్, రాము, రమేశ్, ఆంజనేయులు, శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

చెత్తబుట్టలను పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి

మేడ్చల్ రూరల్, అక్టోబర్ 15: పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరి బాధ్యత అని గుండ్లపోచంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని కండ్లకోయ గ్రామంలో మంగళవారం చైర్ పర్సన్ చెత్తబుట్టలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్వామి, వైస్ చైర్మన్ ప్రభాకర్, కౌన్సిలర్ హంసరాణి , మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు కృష్ణాగౌడ్, అర్జున్ బాబు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఏడీఈగా భాస్కర్‌రావు

శామీర్‌పేట, అక్టోబర్ 15: శామీర్‌పేట ఏడీఈగా భాస్కర్‌రావు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. శామీర్‌పేట ఏడీఈగా విధులు నిర్వహిస్తున్న రమణారెడ్డి సాధారణ బదిలీల్లో భాగంగా నర్సాపూర్‌కు వెళ్లిపోవడంతో ఆ స్థానం లో భాస్కర్‌రావు బాధ్యతలు స్వీకరించారు.ఈసందర్భం గా విద్యుత్ అధికారులు, ఉద్యోగులు శాలువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఏఈలు శ్రీనివాస్‌గౌడ్, సబ్ ఇంజనీయర్ శ్రీధర్, నవీన్, నర్సింహులు,పాల్గొన్నారు.



భాస్కర్‌రావును కలిసిన విద్యుత్ అధికారులు, ఉద్యోగులు

ఎంబీబీఎస్ విద్యార్థులకు ఎమ్మెల్యే బాసట

ఎంబీబీఎస్ విద్యార్థి యోగితకు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డితో కలిసి తులసీభవానికి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే బండారి

రామంతాపూర్,అక్టోబర్ 15: ఎంబీబీఎస్ ఫీజు కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఆర్‌వీఎం ములుగు ఎంబీబీఎస్ కళాశాలలో చదువుతున్న రామంతాపూర్ ఎండోమెంట్ కాలనీకి చెందిన ప్రసన్న కుమార్ రేఖ కుమార్తె యోగితకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బాసటగా నిలిచారు. మంగళవారం తన ట్రస్టు నిధులతో స్వయంగా ఎమ్మెల్యే వారి ఇంటికి వెళ్లి రూ.60 వేల చెక్కును మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ర్యాంక్ మీది ఫీజు నాది అనే నినాదంతోముందుకు సాగుతూ ఉడుతా భక్తిగా తాను పేద విద్యార్థులకు అండగా నిలుస్తున్నానన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ప్రభాకర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ జ్యోత్స్న నాగేశ్వర్ రావు,సర్వబాబు యాదవ్,రామసహాయం శ్రీనివాస్‌రెడ్డి,చాంద్‌పాష,జహంగీర్,మహేందర్,సాగర్, మల్లికార్జున్,పవన్ తదితరులు పాల్గొన్నారు. నాచారం రాఘవేంద్రనగర్ కు చెందిన మహమ్మద్ ఖాజ కుమారుడు మహమ్మద్ ఓమర్ ఫరూక్ తెలంగాణ మైనార్టీ రెసిడెన్సియల్ స్కూల్ 12తరగతిలో 956 మార్కులు సాధించాడు.అదే విధంగా నీట్ ఎంట్రెన్స్‌లో స్టేట్ 1583 సాధించాడు. మంగళవారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అతని ఇంటికి వెళ్లి అభినందించి మెదటి సంవత్సరం ఫీజు రూ.29 వేల చెక్కును అతనికి అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఓమర్ ఫరూక్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.పేద విద్యార్థులకు తమసహకారం ఎప్పుడు ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్ ,విట్టల్ యాదవ్, రామంచందర్,భూపాల్‌రెడ్డి,కర్ణ,బుచ్చన్నగౌడ్, చంద్రశేఖర్, యాదగిరి, వెంకట్‌రెడ్డి,బాల్‌రాజు,లావణ్య,భాగ్య,మల్లమ్మ పాల్గొన్నారు.

ఉప్పల్: మల్లాపూర్ డివిజన్ సూర్యనగర్ కాలనీకి చెందిన బొజ్జ సురేశ్ కూతురు బొజ్జ తులసీభవాని ఉస్మానియా ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు సాధించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మంగళవారం బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఫీజుకు అయ్యే ఖర్చు రూ. 29 వేలు చెక్కు ద్వారా కుటుంబ సభ్యులతో తులసికి కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వాసుగౌడ్, కుంటి కృష్ణ, అల్లాడి కృష్ణయాదవ్, వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఆస్తిపన్ను వసూళ్లను వేగవంతం చేయాలి

కాప్రాసర్కిల్‌లో ఆస్తిపన్ను వసూలుపై రెవెన్యూవిభాగం అధికారులు, సిబ్బందితో డీసీ జగన్ సమీక్షా సమావేశం

కాప్రా, అక్టోబర్ 15: ఆస్తిపన్ను వసూలును వేగవంతం చేయాలని జీహెచ్ఎంసీ కాప్రా సర్కిల్ డిప్యూటీకమిషనర్ జగన్ సర్కిల్ రెవెన్యూవిభాగం ఉద్యోగులను ఆదేశించారు. మంగళవారం సర్కిల్ కార్యాలయంలోని డీసీ చాంబర్‌లో రెవెన్యూవిభాగానికి చెందిన అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్లు, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లు, బిల్‌కలెక్టర్లతో ఆయన సమావేశమై సర్కిల్ పరిధిలోని ఆరు డివిజన్లలో ఇప్పటివరకు జరిగిన ఆస్తిపన్ను వసూలుపై డీసీ సమీక్షా సమావేశం నిర్వహించారు. కాప్రా సర్కిల్‌లో 2025 మార్చి 31 లోపు ఆస్తిపన్ను లక్ష్యం రూ.72.43 కోట్లు వసూలయ్యేలా ఆయా డివిజన్ల పరిధిలోని బిల్‌కలెక్టర్లు, టాక్స్ ఇన్‌స్పెక్టర్లు ప్రణాళికాబద్ధంగా పన్ను వసూళ్లు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా పెండింగ్‌లో ఉన్న ఆస్తిపన్ను బకాయిదారుల నుంచి పన్ను వసూలును ముమ్మరం చేయాలని అన్నారు. కాప్రాసర్కిల్‌లో ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు రూ.43.54కోట్ల ఆస్తిపన్ను వసూలు అయిందని, ఈ ఆర్థిక సంవత్సరం మార్చి 31 లోపు ఇంకా రూ.28.88కోట్ల ఆస్తిపన్ను వసూలు చేయాల్సి ఉందని సర్కిల్ రెవెన్యూవర్గాలు తెలిపాయి. ఈ సమావేశంలో ఏఎంసీలు, వార్డు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

రేణుకా ఎల్లమ్మకు పూజలు చేస్తున్న దర్శించుకుంటున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, ప్రజాప్రతినిధులు, భక్తులు.

శామీర్‌పేట, అక్టోబర్ 15 ఆధ్యాత్మిక చింతన మనస్సును ప్రశాంతంగా ఉంచుతుందని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. శామీర్‌పేటలోని రేణుకాఎల్లమ్మతల్లి ఆలయ 7వ వార్షికోత్సవాన్ని గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వజ్రేశ్‌యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, నక్క ప్రభాకర్‌గౌడ్, సినీ నటుడు రమణారెడ్డి, ఏఎంసీ చైర్మన్ నర్సింలుయాదవ్‌లతో కలిసి ఎమ్మెల్యేమల్లారెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ భూమిరెడ్డి, మాజీ జడ్పీటీసీలు, బాలేశ్, అనితలాలయ్య, మాజీ సర్పంచ్ కిశోర్‌యాదవ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్.గౌడ్, మాజీ ఎంపీటీసీలు సుదర్శన్, సాయిబాబు, ముజీబుద్దిన్, మాజీ ఉపసర్పంచ్‌లు రమేశ్‌యాదవ్, ప్రభాకర్‌రెడ్డి, మహేందర్‌యాదవ్, రమణారెడ్డి, నర్సింహారెడ్డి, సంతోశ్‌గౌడ్, పవన్‌గౌడ్, రమేశ్‌గౌడ్, శ్రీకాంత్‌గౌడ్, నవీన్, పవన్‌ముదిరాజ్, చాంద్ పాషా, గౌడ సంఘం నేతలు, భక్తులు పాల్గొన్నారు.

అబ్దుల్ కలాంకు నివాళి

మేడ్చల్, అక్టోబరు 15 : భారతరత్న మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్‌కలాం జయంతి సందర్భంగా మంగళవారం మేడ్చల్ మున్సిపాలిటీలోని గిర్మాపూర్ జిల్లా ఉన్నత పాఠశాలలో ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు అంజయ్య, ఉపాధ్యాయులు సత్యనారాయణ, ప్రేమ్‌కుమార్,శివకుమార్, జనార్దన్, మంజుల, వాణి, పద్మావతి, సౌజన్య, శైలజ, కావ్య పాల్గొన్నారు.

అబ్దుల్ కలాం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

కేటీఆర్‌కు దసరా శుభాకాంక్షలు

కేటీఆర్‌కు దసరా శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్

రామంతాపూర్, అక్టోబర్ 15: దసరా పండుగను పురస్కరించుకొని చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ మంగళవారం మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు.శాలువాతో ఘనంగా సన్మానించారు.దసరా జమ్మి, అంక్షితలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొండల్‌రెడ్డి,జగన్,బంటి పాల్గొన్నారు.

బాధితులకు అండగా ఉంటాం

మేడ్చల్, అక్టోబరు 15 : బోడుప్పల్‌లో పేదల ఇండ్ల స్థలాలను రాత్రి రాత్రే నయీం గ్యాంగ్ తరహా ఒక గ్యాంగ్ కబ్జా చేస్తున్నదని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాలనీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫెడరేషన్ చైర్మన్ రాపోలు రాములు, వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బాధితులకు తాము అండగా ఉంటామని వారు తెలిపారు. మంగళవారం బాధితులు చేపట్టిన ఆందోళనకు ఫెడరేషన్ తరుపున మద్దతు తెలిపా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వేనంబరు 63/1లోని ప్రభుత్వ భూమి లో 19999లో 1150 మంది పేదలకు అప్పటి హోంమంత్రి దేవేందర్‌గౌడ్ పట్టా లు అందజేశారన్నారు. ఆ స్థలంలో దేవేందర్‌నగర్,గౌతంనగర్,సీతారాంనగర్, అం బేద్కర్‌నగర్‌లో ఏర్పడ్డాయన్నారు. పట్టా ఉండి, ఇండ్లు నిర్మించుకోలేని కుటుంబాల ఖాళీ స్థలాలపై కన్నేసిన గ్యాంగ్ ఆ భూమిని ఆక్రమించుకొని, రాత్రి రాత్రే అక్రమ నిర్మాణాలు చేపడుతుందని తెలిపారు. అడ్డుకోబోతున్న బాధితులపై దాడులకు పాల్పడుతున్నారని చెప్పారు. ఇప్పటికే గ్యాంగ్‌లోని ప్రధాన సూత్రధారులు పలువురిపై కేసులు నమోదైనట్టు తెలిపారు. గ్యాంగ్ అరాచకాలపై పోలీసు, రెవెన్యూ అధికారులు, స్థానిక కార్పొరేటర్ ఏం చేస్తున్నట్టు అని ప్రశ్నించారు. ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్తామని, పేదలకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని వారు అన్నారు.

పేదల ఆందోళనకు మద్దతు తెలుపుతున్న కాలనీస్ వేల్ఫేర్ అసోసియేషన్ ఫెడరేషన్ చైర్మన్ రాములు, వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

ప్రజా సమస్యలపై పాదయాత్ర

దుండిగల్, అక్టోబర్ 15 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 21వ డివిజన్ శ్రీసాయినగర్‌లో మంగళవారం డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు కాసాని వీరేశ్ ముదిరాజ్, స్థానిక కాలనీ వాసులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ, ఓపెన్‌నాలా పనులను, అలాగే దెబ్బతిన్న రోడ్లను మరమ్మతులు చేయాలని డిప్యూటీ మేయర్ అధికారులకు సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని స్థానికులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ ప్రవీణ్, బీఆర్ఎస్ నాయకులు సాంబశివారెడ్డి,జలగం చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్రీసాయినగర్‌లో పర్యటిస్తున్న డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్, సీనియర్ నాయకులు కాసాని వీరేశ్ తదితరులు

ఇద్దరు అదృశ్యం

లక్ష్మణ్‌రావు(ఫైల్)

నేరేడ్‌మెట్,అక్టోబర్15: వృద్ధుడు అదృశ్యమైన సంఘటన నేరేడ్‌మెట్‌పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ సం దీప్‌కుమార్ కథనం ప్రకారం..నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పీబీకాలనీలో నివాసం ఉంటున్న పసుపులేటి లక్ష్మణ్‌రావు (78) ఈనెల 12న ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లిపోయాడు. అతడికి మతిస్థిమితం లేదు. బంధువులు స్నేహితుల వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో కుటుంబసభ్యులు మంగళవారం నేరేడ్‌మెట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఎవరికైనా ఆచూకీ తెలిస్తే నేరేడ్‌మెట్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని సీఐ కోరారు.

పోచారం పోలీస్టేషన్ పరిధిలో ..

ఘటకేసర్:మహిళ అదృశ్యమైన ఘటన పోచారం పోలీస్టేషన్ పరిధిలో ఈనెల 14న జరిగింది. పోలీసుల కథనం ప్రకారం..రాంపల్లి డబుల్ బెడ్‌రూం ఇండ్ల కాలనీ లో నివాసం ఉండే అంబిక(26) తల్లిదండ్రులతో కలిసి ఇంట్లో పడుకోగా ఉదయం తండ్రి శాకప్ప నిద్రలేచి చూడగా కూతురు కనిపించలేదు. దీంతో ఆమె కోసం వెతికినా ఫలితం లేదు. పోలీసులకు ఫిర్యాదు చేశారు.కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కమ్యూనిటీహాల్ నిర్మాణానికి భూమిపూజ

పీర్జాదిగూడ, అక్టోబర్15: చెన్నారెడ్డి ఎంక్లేవ్-1 కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి పీర్జాదిగూడ నగరపాలక సంస్థ 20వ డివిజన్ కార్పొరేటర్ పోచయ్య మంగళవారం భూమి పూజ చేశారు.కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ అధ్యక్షుడు చంద్రశేఖర్, ప్రధానకార్యదర్శి లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పియూష్‌రాయ్ బ్రాంజ్ మెడల్ కైవసం

కోచ్ జగదీష్ బాబుతో పియూష్ రాయ్

నేరేడ్‌మెట్,అక్టోబర్ 15: ఉత్తరఖాండ్ మదర్ ఇండియా పబ్లిక్ స్కూల్ వేదికగా జరుగుతున్న సీబీఎస్‌సీ 2024 తైక్వాండో నేషనల్ చాంపియన్‌షిప్ పోటీలు జరుగుతున్నాయి.అందులో భాగంగా తైక్వాండోఅండర్ 14 బాయిస్ 41 కేజీలో యాప్రాల్ ఇండస్ స్కూల్ చదువుకుంటున్న పియూష్‌రాయ్ బ్రాంజ్ మెడల్ సాధించాడు. బ్రాంజ్ మెడల్ సాధించిన పియూష్ రాయ్‌ని స్కూల్ యాజమాన్యం, కోచ్ జగదీష్ బాబు అభినందించారు.

సాయిబాబా కుటుంబానికి పరామర్శ

కాప్రా: ఇటీవల మృతి చెందిన ఢిల్లీ ప్రొఫెసర్ సాయిబాబా నివాసానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న సీపీఐ జాతీయ కార్యవర్గసభ్యులు చాడ వెంకట్‌రెడ్డి, సీపీఐ నాయకులు.

మధ్యాహ్న భోజన కార్మికుల ఆందోళన

ఆందోళన చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

మేడ్చల్, అక్టోబరు 15 : పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని మధ్యాహ్న భోజన కార్మికులు మంగళవారం మండల విద్యాశాఖ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు మాట్లాడుతూ ఆరు నెలలుగా బిల్లులు చెల్లించక పోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కేవలం బియ్యం మాత్రమే సరఫరా చేస్తుందని, మిగితా సరుకులు, కూరగాయలు, గుడ్లు తామే కొనుగోలు చేస్తున్నామన్నారు. మార్కెట్‌లో అన్ని ధరలు పెరిగిపోయాయన్నారు. ఆరు నెలలుగా బిల్లులు చెల్లించకుంటే తామెలా బతికేదన్నారు. వేతనం కూడా కేవలం రూ.3వేలు మాత్రమే ఇస్తున్నారన్నారు.అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో కార్మికుల వేతనం రూ.3వేల నుంచి రూ.10వేలకు పెంచుతామని ఇచ్చిన హామీని సీఎం నేరవేర్చడం లేదన్నారు. వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించడంతో పాటు వేతనాన్ని రూ.10వేల పెంచాలని వారు డిమాండ్ చేశారు.

పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ఘటకేసర్,అక్టోబర్15: ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమం, సంక్షేమ పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి వజ్రేశ్‌యాదవ్ కార్యకర్తలకు సూచించారు. మంగళవారం రాత్రి ఘటకేసర్ పోచారం మున్సిపాలిటీల కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశంలో ఇందిర మ్మ ఇండ్ల కమిటీల ఏర్పాటుపై అవగాహన కార్యక్రమాన్ని అన్నోజి గూడలోని ఓఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి వైర్‌ప్సన్ పావనీ,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలో జరిగిన కాంగ్రెస్ నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న వజ్రేశ్ యాదవ్

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి

కీసర,అక్టోబర్5: పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీ నుంచి నవంబర్ 14 వరకు మూడు నెలల వయస్సు పైబడిన దూడలకు, ఆవులకు, గేదెలకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయనున్నట్లు మం డల పశువైద్యాధికారి డాక్టర్ శ్యామల తెలిపారు. రైతులు విధిగా తమ పశువులకు టీకాలు వేయించాలని కోరారు. ఇయర్ ట్యాగ్ నంబర్ లేని పశువు చెవికి ఈయర్ ట్యాగ్ వేయించాలన్నారు. కార్యక్రమంలో చీర్యాల్ జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ ప్రవీన్‌గౌడ్, పశువైద్య సహాయకుడు సంతోష్, సిబ్బందియాదగిరి, కుమార్,మల్లేశ్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

కుత్బుల్లాపూర్,అక్టోబర్15:కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం రూ.2 కోట్ల 26 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్‌లతో పాటు కౌన్సిలర్లు, అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. అపర్ణఫామ్ మెడోస్‌లో రూ. 98 లక్షలతో సీసీరోడ్డు పనులు, 1వ వార్డులో రూ.10 లక్షల వ్యయంతో ఓపెన్‌జిమ్, ఐదో వార్డులోని నూజీవీడు వద్ద రూ.70లక్షల వ్యయంతో వీధిదీపాలు, ఏడవ వార్డులో రూ.25 లక్షలతో సీసీ రోడ్డు పనులు, 8వ వార్డులో రూ.49 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని శివారు మున్సిపాలిటీలను అన్నీ రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంతో పాటు భవిష్యత్‌తరాల అవసరాల కోసం కోట్లాది వ్యయంతో ప్రత్యేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీహరి, కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, పూజారి వసంత, ఫాక్స్ వైస్ చైర్మన్ రవీందర్‌రెడ్డి ఉన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE AT JANGAON

O.S. No. 559 of 2023

Between:-
Komire Yellaiah ...Plaintiff
And
Marka Vijaya and others ...Defendants

NOTICE

To,

D1. Martha Vijaya W/o Raju, Aged 30 years, Occ: Agriculture, R/o H.No. 30-260/11 A/1/2, New Sainathpuram, Old Suffilguda, Medchal Malkajgiri District, Hyderabad.

D2. Dilip Singh Thakur S/o Mangalsingh Thakur, Aged 58 years, Occ: Agriculture, R/o H.No.29-1368/2, Plot No. 100, 204, Near Venkateshwara Temple, A.S.